క్లుప్తంగా

పంటలను కాపాడాలి

ఖమ్మంమయూరిసెంటర్: నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, వరి, మిరప, పెసర తదితర పంటలు ఎండుతున్నాయని, పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎడమ కాలువ పరిధిలో వైరా నుంచి దిగువకు గోదావరి జలాలను యుద్ధప్రాతిపదికపై సాగర్ కాల్వకు అనుసంధానించి పంటలను కాపాడాలన్నారు. మంత్రులు, అధికారులు స్పందించి సాగునీరు విడుదల చేయాలన్నారు.

సన్మానం

నేలకొండపల్లి: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజీవ్ ట్రోఫీ–17 టోర్నమెంట్ విజేత నేలకొండపల్లి జట్టును మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సన్మానించారు. ఇదే క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

టీఎన్జీవోస్ నూతన కమిటీకి..

ఖమ్మం సహకారనగర్: నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదన శ్రీనివాసరావులతో పాటు జిల్లా కమిటీ సభ్యులను వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఏరియా ఆస్పత్రి ఏఓ గోవర్ధన్ తదితరులు సన్మానించారు. మంగళవారం నగరంలోని టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీనియర్ అసిస్టెంట్ నదీమ్‌బాయ్, శ్రావణ్ కుమార్, జిల్లా నాయకులు శ్రీకాంత్, రాధాకష్ణ, కరణ్‌సింగ్, చంద్రశేఖర్, హరికష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భవిష్యత్ యువతరానిదే..

ఖమ్మంరూరల్: దేశ భవిష్యత్ యువతరానిదేనని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు సిద్దినేని కర్ణకుమార్ అన్నారు. మండలంలోని ఆరేకోడులో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు ఊతం ఇస్తూ యువతను పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాలకులు విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాల్సి ఉందని, వారికి ఏఐవైఎఫ్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సంతోష్, మహేష్, ఎ.సైదులు, సత్యం, ఉదయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు పోరాటాలు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారీగా పోరాటాలు చేయడమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి. మంగళవారం నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో సమావేశం జరగగా.. పలువురు నాయకులు మాట్లాడారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన భూమిని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, దానికి నిరసనగా ఉద్యమమే శరణ్యమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, నర్వనేని వెంకట్రావు, టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు కనకం సైదులు, నాయకులు వై.సాంబశివరావు, శెట్టి రజనీకాంత్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రాము పాల్గొన్నారు.

బైక్‌ను దహనం చేసిన దుండగులు

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడులో ఇంటిముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారు. మహబూబాబాద్ జిల్లా ఉల్లెపల్లికి చెందిన నవిలి యాకస్వామి బచ్చోడులో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఆయన పనులకు వెళ్లొచ్చాక ఇంటి ఎదుట బైక్ పార్క్ చేసి నిద్రించాడు. మంగళవారం తెల్లవారుజామున చూడగా మోటార్ సైకిల్ లేకపోవడంతో గాలిస్తుండగా లచ్చగూడెం వెళ్లే దారిలో పూర్తిగా కాలిపోయి ఉందని గుర్తించారు. ఘటనపై యాకస్వామి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

చలివేంద్రాలు ప్రారంభం

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ఎంపీఓ సూర్యనారాయణ గ్రామపంచాయతీ కార్యదర్శులు సుజాత, రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని తాగేనీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ సలాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక లెనిన్‌నగర్‌లో చాన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో స్టోరేజ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని, వాటర్ ఫిల్టర్ బెల్ట్ సమర్థ్యాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్నేరును పరిశీలించారు. నగర సహాయ కార్యదర్శి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి శశిధర్, నరసింహారావు, రెహమాన్, రఫీ, రాజు, కాలేష పాల్గొన్నారు.

విధుల్లో 'గుర్తింపు' తప్పనిసరి

కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య


ఐడీ కార్డులు అందుకున్న ఉద్యోగులతో కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలకసంస్థ కార్యాలయంలో పని చేసే రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. మంగళవారం కేఎంసీ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఉద్యోగులు, సిబ్బందికి ఐడీ కార్డులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఐడీ కార్డులు లేకుండా హాజరు కావొద్దని, పని వేళల్లో కార్యాలయం నుంచి బయటకు వెళ్లొద్దని చెప్పారు.

డివిజన్లలో గ్యాంగ్ వర్క్..

నగరంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అధికారులు గ్యాంగ్‌వర్క్ కొనసాగిస్తున్నారు. మంగళవారం 4వ, 21వ, 32వ, 39వ, 44వ, 50వ డివిజన్లలో డివిజన్‌కు 20 మంది కార్మికుల చొప్పున కేటాయించి రోడ్లు, డ్రెయినేజీలను శుభ్రం చేయిస్తున్నారు. రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, గుట్టలుగా ఉన్న మట్టి కుప్పలు, రాళ్లను జేసీబీల సాయంతో తొలగించారు. కాగా, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య ఈ పనులను పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

ఖమ్మం సహకారనగర్: ఈ నెల 27న జరగనున్న వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం నగరంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మేధావులు మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం ఉన్నందున మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఓ.ఫిరోజ్, కౌసర్ ఫాతిమా, షాజియా, ప్రశాంతి, సౌజన్య, వీరయ్య, గోపి, హాజీ, రాధా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేశవులు

పోలింగ్ కేంద్రం సందర్శన

నేలకొండపల్లి: ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు తొలిసారిగా నూతన ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాన్ని పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేయగా.. మంగళవారం తహసీల్దార్ జె.మానిక్‌రావ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు విద్యుత్, తాగునీరు ఇతరత్రా సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.రవి తదితరులు పాల్గొన్నారు.

పరోపకారం కోసమే ఉపవాసాలు

ఖమ్మం మామిళ్లగూడెం: పరోపకారం అలవర్చుకునేందుకు రంజాన్ నెల ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని జమాతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇఫ్రత్ భాను అన్నారు. జమాతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఉర్దు ఘర్ షాదీఖానాలో నిర్వహించిన రంజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యతపై ముస్లిం మహిళలందరికీ అవగాహన ఉండాలన్నారు. ఈ సమావేశంలో జమాతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫహీం సుల్తానాతో పాటు అస్ఫియ అన్జుమ్, హుస్సేన్‌బీ, ఖాసిమ షాహిన్, సైదా బాను, సీమ అతహర్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

కామేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తలింగాలలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని,ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు.

సరోత్తంరెడ్డిని గెలిపించాలి..

ఖమ్మం మామిళ్లగూడెం/నేలకొండపల్లి/కూసుమంచి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ భేతి సుభాష్‌రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ శ్రేణులు ఈవీ రమేష్, శ్యామ్ రాథోడ్, కార్పొరేటర్ సత్యనారాయణ, సరస్వతి, అంజయ్య, కిరణ్, శైలేష్‌రెడ్డి, నరేష్, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే సరోత్తంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేలకొండపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యాన, కూసుమంచిలో పార్టీ రాష్ట్ర నాయకుడు దేవకీ వాసుదేవరావు, పాలేరు ఇన్‌చార్జ్ నున్నా రవికుమార్ ప్రచారం నిర్వహించారు.

వార్షికోత్సవాలు..

☞ వికాస్ పాఠశాల..


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వికాస్ కరస్పాండెంట్ లావణ్య

ఖమ్మం సహకారనగర్: నగరంలోని వికాస్ పాఠశాల 5వ వార్షికోత్సవాన్ని సిక్వెల్ ప్రాంగణంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, వికాస్ పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, ఫేమా కన్వీనర్ ఎం.శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యనందించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ లావణ్య మాట్లాడగా.. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

☞ లిటిల్ ఇండియన్స్..


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యాజమాన్యం, ఇతరులు

నగరంలోని లిటిల్ ఇండియన్ స్కూల్ 23వ వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర్, కార్పొరేటర్ కె.మురళీ, ఎం.మనోహర్, మక్బుల్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జి.కాంతారావు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జ్యోత్స్న శంకర్ మాట్లాడగా.. హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాషా, చంద్రం పాల్గొన్నారు.

'రెజొనెన్స్ శ్రీనగర్' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల నిర్వహించిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పరీక్షలో జిల్లా స్థాయిలో టాపర్స్‌గా తమ విద్యార్థులు ఎన్.భువనచంద్ర, డి.జస్మితలు నిలిచారని రెజొనెన్స్ శ్రీనగర్ డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు తెలిపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు.

'న్యూవిజన్'లో ఫేర్‌వెల్..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థులకు పదో తరగతి ఒక మైలురాయి అని, దీన్ని ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికతో చదివి మంచి మార్కులు దాటాలన్నారు. అనంతరం పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తీక్ మాట్లాడగా.. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ సీహెచ్.గోపిచంద్, ప్రిన్సిపాల్ అబాద్ అలీ, జీవీ మైఖేల్, మాధవి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

జాబ్‌మేళాకు విశేష స్పందన


ఎంపికైన అభ్యర్థులతో ప్రిన్సిపాల్, తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్లేస్‌మెంట్స్ సెల్, తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యాన మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా తెలిపారు. ఈ జాబ్‌మేళాకు మొత్తం 426 మంది అభ్యర్థులు హాజరు కాగా 198 మంది 8 కంపెనీలకు ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ చింతా సుధాకర్, టీఎస్.కేసీ కోఆర్డినేటర్ ఎం.మాధవి, మెంటార్ ఈ.వేలాద్రి, మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ వై.రమేష్, బి.వెంకన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కాగా, జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యాన మంగళవారం క్విజ్, వన్ మినిట్ షో, ఇన్నోవేటివ్ ఐడియాస్ తదితర పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అధ్యాపకులు అనిత, రాజశేఖర్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో ప్రాజెక్ట్ ఎక్స్‌పో


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో మంగళవారం ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం ద్వారానే వినూత్న ఆవిష్కరణలు బయటకు వస్తాయన్నారు. అనంతరం ఇన్నోవ్‌సెంట్రిక్ డైరెక్టర్ రాజశేఖర్, కృష్ణ జ్యోతిలు ప్రాజెక్ట్ తయారీలో ఉన్న దశలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, జె.రవీంద్రబాబు, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్ల కోసం ప్రచారం..

నేలకొండపల్లి: రానున్న విద్యా సంవత్సరానికి నూతన అడ్మిషన్ల కోసం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం కళాశాలలో అందిస్తున్న సౌకర్యాలపై వివరించారు.

గురుకులంలో ఫేర్‌వెల్..

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం, ఫెర్‌వేల్ డే కార్యక్రమాలు నిర్వహించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.

'శ్రీచైతన్య గ్లోబెల్ విస్తా'లో ఫుడ్‌ఫెస్ట్..

ఖమ్మంఅర్బన్: నగరంలోని శ్రీచైతన్య గ్లోబెల్ విస్తా పాఠశాలలో మంగళవారం ఫుడ్‌ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయసుధ, ఏజీఎం చేతన్ తదితరులు పాల్గొన్నారు.





శివోత్సవం ప్రారంభం..

- నేడు మహాశివరాత్రి వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు పూర్తి

ఖమ్మంగాంధీచౌక్: మహాశివరాత్రి కోలాహలం నెలకొంది. శివాలయాల్లో మంగళవారం మహాశివ రాత్రి వేడుకలు ప్రారంభం కాగా, మహాశివుడి కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి జరగనుంది. ఈ మేరకు ఆలయాలకు వేలాదిగా తరలిరానున్న భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీటి వసతి ఇతర ఏర్పాట్లు చేశారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలో అంగరంగ వైభవంగా, జాతరగా సాగే మహాశివరాత్రి వేడుకకు ఖమ్మం నుంచి పలు మార్గాల్లో ప్రత్యేక బస్సులను నడపనున్నారు.

శివపార్వతుల వివాహ వేడుకే మహాశివరాత్రి

శివ, పార్వతుల వివాహం జరిగిన రోజును మహాశివ రాత్రి వేడుకలను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఫాల్గుణ మాసం కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహాశివరాత్రి జరుపుకుంటారు. శివుడు మహాశివరాత్రి రోజున లింగాకారంగా ఆవిర్భవించాడని ప్రతీతి. ఈ రోజంతా ఉపవాసం, రాత్రి జాగరణ చేస్తారు. శివాలయాల్లో లింగోద్భవ పూజలు నిర్వహిస్తారు.

శివాలయాల్లో సందడి

మహాశివ రాత్రి సందర్భంగా శివాలయాల్లో సందడి నెలకొంది. నిర్వాహకులు ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. జిల్లాలో ప్రధానంగా ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని శ్రీసంగమేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజులు జరగనున్న వేడుకలను ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ సంగమేశ్వరునికి తొలి పూజలు చేసి జాతరను అధికారికంగా ప్రారంభిస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఖమ్మంలోని శ్రీగుంటుమల్లేశ్వరస్వామి, కూసుమంచిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం తదితర దేవాలయాల్లో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు, ధర్మకర్తల మండళ్లు, భక్త మండళ్లు ఆధ్వర్యాన ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


ఖమ్మం: విద్యుత్ దీపాలంకరణలో బ్రహ్మణబజార్ శివాలయం


ఖమ్మంరూరల్: తీర్థాల జాతరలో ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు

శివాలయానికి రూ.50 వేల విరాళం


విరాళం అందిస్తున్న కిషోర్‌బాబు

ఖమ్మంఅర్బన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని కెకొండగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయానికి నగరంలోని గోపాలపురంకు చెందిన దేవభక్తని కిషోర్‌బాబు దంపతులు మంగళవారం ఆలయ అధ్యక్షుడు, కార్పొరేటర్ నాగండ్ల కోటికి రూ.50 వేల విరాళం అందించారు. అలాగే భక్తులకు అన్నదానం కోసం డీపీఆర్ కన్‌స్ట్రక్షన్స్, వసుంధ డెవలపర్స్ సంయుక్త ఆధ్వర్యాన 10 క్వింటాళ్ల బియ్యం అందించినట్లు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ..

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామంలో మార్చి 8 నుంచి 11వ తేదీ వరకు శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ జాతరకు సంబంధించిన కరపత్రాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఆవిష్కరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్,ఏఇతర ఫైనాన్స్‌లోఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్ [H-783412]

Wanted

■ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 25,000 నుండి 30,000 వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్ : 95504 67459. [M-SCA25001809]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్ జీ : 20K. Ph: 8977639662, 8977639663 [SCA25001803]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు మా ప్రతినిధులను సంప్రదించండి

వివరాలకు :

ఖమ్మం	: 9705444182
	9010299957
కొత్తగూడెం	: 9010223783
పాల్వంచ	: 9705444183
భద్రాచలం	: 9951602914
మణుగూరు	: 9705944416
సత్తుపల్లి	: 9652868642
మధిర	: 9949927792

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్.ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 8184
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎస్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957